Date : 24.02.2020

# Report on Drug Awareness Programe by district Collector and Excise officers

KLEF, Hobby Clubs organized an event named "AWARENESS ON DRUGS" in R & D theater, KLEF. Drugs have ruined countless innocent lives and careers. , Samyul Ananda Kumar, Collector of Guntur has addressed the students about Drug addiction which is a very severe problem around the world. When addicted, you may not be able to control your drug use and you may continue using the drug despite the harm it causes. Drug addiction can cause serious, long-term consequences including problems with physical and mental health, relationships, employment and the law . Don't try to play with your own life, don't spoil your life. Excise Deputy commissioner, Adiseshu advised students It is noticed that students majorly consume drug out of unfair expectations and stress. When students fail to get any kind of emotional support they turn towards drug in order to calm their agitation or anger. Registrar Lakshmi Kantam felicities the guest of honor.The programme supervisor by Dr.Habbibullah Khan Dean student Affairs, Dr.K.Ravindranath Associate Dean, Dr.R.Subhakar Raju Prof.Incharge have contributed their might for the success.

| | | |
|---|---|---|
| Date of Event | : | 22.02.2020 |
| Title of event | : | Drug Awareness Programe |
| Venue | : | KLEF |
| Organized by | : | KLEF |
| Number of students Participated | : | 170 |
| Number of Faculty Participated | : | 5 |







# మాదకద్రవ్యాల వినియోగంతో ముప్పు

## అవగాహన సదస్సులో కలెక్టర్, ఎక్సైజ్ డెప్యూటీ కమిషనర్



సదస్సులో కలెక్టర్ శామ్యూల్ ఆనందకుమార్ తదితరులు

**తాడేపల్లి, ఫిబ్రవరి 22(ప్రభ న్యూస్) :** కె ఎల్ విశ్వవిద్యాలయంలో హబ్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదిశేషు మాట్లాడుతూ మాదకద్రవ్యాల సేవించడం అలవాటు గా మారి శరీరానికి, వ్యక్తికీ, కుటుంబానికి ఇబ్బందులను గురిచేస్తుందన్నారు. మొదట్లో మాదక ద్రవ్యాల సేవించడం తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చిన సుదీర్ఘకాలం సేవిస్తే ఆరోగ్యానికి ఎంతో ముప్పు తెస్తుందని తెలిపారు. ఇలాంటి అనర్థాలను ముందే గుర్తించి యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాధితులకు వైద్య సౌకర్యాలతో పాటు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. అనంతరం గుంటూరు జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్ మాట్లడుతూ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు వాడడం ఆరోగ్యానికి హానికరమన్నారు. మాదకద్రవ్యాల వలన ప్రమాదాలు, అత్యాచారాలు, హింసా పెరిగిపోతున్నాయన్నారు. గంజాయి, నల్లమందు, బ్రౌన్ షుగర్, హెరాయిన్, కొకైన్, తదితర మాదక ద్రవ్యాలకు బానిసలై కొంతమంది యువత తమ భవిష్యత్ ను నాశనం చేసుకుటున్నారన్నారు. విద్యార్థి దశలో గాడి తప్పుతూ డ్రగ్ మత్తులో పడి యువత తమ బంగారు భవిష్యత్తును అంధకారం మయం చేసుకుంటుదని స్పష్టం చేశారు. అనంతరం మద్యపాన నిషేధ చైర్మన్ లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ ఈ మాదక ద్రవ్యాలకు చాలా మంది ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి చదువుతున్న విద్యావంతులే అలవాటుపడుతున్నారన్నారు. పరిస్థితి చేయజారాక మానసిక వైద్య నిపుణుల వద్దకు వస్తున్నవారి సంఖ్య చూస్తే ఆశ్చర్యం కలుగుతోందని తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ కె. శ్రీనివాసులు, ఎక్సైజ్ , ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ ఎస్. బాలకృష్ణన్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ చంద్రశేఖరరెడ్డి, ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ ప్రమీలా రాణి, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఆర్ లక్ష్మీకాంతం, విద్యార్థి విభాగ సంక్షేమ అధిపతి డీన్ డాక్టర్ హబిబుల్లా ఖాన్, హబ్ క్లబ్ ప్రొఫెసర్ డాక్టర్ శుభకర్ రాజు పాల్గొన్నారు.





# మత్తుతో జీవితాలు చిత్తు

## కలెక్టర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్

వడ్డేశ్వరం (తాడేపల్లి), ఫిబ్రవరి 22: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంతో బంగారం లాంటి జీవితాలు చిత్తవుతాయని, విద్యార్థులు, యువత, పెద్దలు వీటికి దూరంగా ఉండాలని కలెక్టర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై ఎక్సైజ్ శాఖ, కేఎల్‌యూ హాబీ క్లబ్స్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కలెక్టర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడడం ఆరోగ్యానికి హానికరమని, వీటి వలన ప్రమాదాలు, అత్యాచారాలు, హింస పెరుగుతున్నాయన్నారు. గంజాయి, నల్లమందు, బ్రౌన్‌షుగర్, హెరాయిన్, కొకైన్ తదితర మాదక ద్రవ్యాలకు బానిసలై కొంతమంది యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. క్షణకాలం సంతోషం నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేస్తుందన్నారు. ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదిశేషు మాట్లాడుతూ మొదట్లో మాదక ద్రవ్యాల సేవనం తాత్కాలిక ఆనందాన్ని ఇస్తుందని, సుదీర్ఘకాలం సేవిస్తే ఆరోగ్యానికి ముప్పు తెస్తుందని వ్యాఖ్యానించారు. మద్యపాన నిషేధ సంస్థ ఛైర్మన్ లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు ఎక్కువగా ఇంజనీరింగ్, మెడిసిన్ వంటివి చదువుతున్న విద్యార్థులకు అలవాటుగా మారాయని, గణాంకాలు చెబుతున్నాయన్నారు. గంజాయి రవాణాలో చిక్కుకుని, పోలీసులకు పట్టుబడి జీవితాన్ని జైలు పాలు చేసుకుంటున్న యువత ఎందరో ఉన్నారని వ్యాఖ్యానించారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.



ప్రసంగిస్తున్న కలెక్టర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్

కార్యక్రమంలో రిజిస్ట్రార్ లక్ష్మీకాంతం, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, హాబీ క్లబ్స్ ప్రొఫెసర్ ఇన్‌చార్జి డాక్టర్ శుభకర్‌రాజు, మధుసూదనరావు, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రమీలారాణి, శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Paper: Andhrajyothi (Guntur Amaravathi) Date: 23/2/2020 Page No: 5